వివిధ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 12: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈడీ మొదటి, మూడో సెమిస్టర్ రెగ్యులర్, బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్, ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ వన్ టైం ఛాన్స్ పరీక్షలను ఈ నెల 18వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, మార్చి 12: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలతో పాటు బీఈడీ పరీక్షల రివాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఆయన చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

బీసీఏ పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొ. శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీసీఏ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ మెయిన్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈ నెల 21వ తేదీలోగా సంబంధిత కళాశాలలో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను వచ్చే నెలలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

నిర్వహణ లేక నిరుపయోగం

- తాగునీరు, కరెంటు సరఫరా లేక శుభకార్యాల నిర్వహణకు ఆటంకం
- శాంతినగర్ కమ్యూనిటీ హాల్ నిరుపయోగం
- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ..
- పట్టించుకోని జీహెచ్‌ఎంసీ అధికారులు

చెత్త, చెదారం, మద్యం సీసాలతో దర్శనమిస్తున్న కమ్యూనిటీ హాల్

అడ్డగుట్ట, మార్చి 12: జీహెచ్‌ఎంసీ అధికారుల నిఘా లోపం, నిర్లక్ష్యం కారణంగా లక్షల నిధులు వెచ్చించి నిర్మించిన సామాజిక భవనం ప్రజలకు అందుబాటులో ఉన్నా.. నిరుపయోగంగా తయారైంది. బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో పేద, మధ్యతరగతి ప్రజల శుభకార్యాల కోసం అడ్డగుట్ట శాంతినగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రస్తుతం ఆ హాల్లో సరైన వసతులు లేక నిరుపయోగంగా మారింది. దీనికి కారణం జీహెచ్‌ఎంసీ అధికారులేనని, వారు ఏ మాత్రం పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. శుభకార్యాలను నిర్వహించుకునేందుకు వీలు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వసతుల కల్పనపై నిర్లక్ష్యం..

హాల్‌లో పూర్తిస్థాయిలో వసతులను కల్పించకపోవడంతో శుభకార్యాలను నిర్వహించుకోలేకపోతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కరెంటు సరఫరా లేక నెలలు గడుస్తున్నదని, బోర్ పాడైనా కనీసం ఉపయోగంలోకి తీసుకురావడానికి చర్యలు తీసుకోవడం లేదన్నారు. వసతులు లేక డబ్బులు వెచ్చించి వేరేచోట శుభకార్యాలను నిర్వహించుకోవాల్సి వస్తుందని తమ ఆవేదనను ఈ సందర్భంగా వ్యక్తం చేశారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా...

కమ్యూనిటీ హాల్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని పలువురు వాపోతున్నారు. కరెంటు లేకపోవడంతో రాత్రి సమయంలో శుభకార్యాలు నిర్వహించుకోవడానికి వీలు లేకుండా పోయిందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయి వసతులు కల్పించి స్థానికులు కోరుతున్నారు.

ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

అవగాహన శిబిరంలో మాట్లాడుతున్న సైకాలాజిస్ట్ జ్యోతి, ఉపాధ్యాయులు

బన్సీలాల్ పేట్, మార్చి 12: అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయగలను అనే ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి మార్కులతో ప్రతిఒక్కరు పాసవుతారని ప్రముఖ సైకాలజిస్ట్ పి.జ్యోతి రాజా అన్నారు. బుధవారం బన్సీలాల్‌పేట్‌లోని చాచా నెహ్రూనగర్ కమ్యూనిటీ హాల్లో రెయిన్‌బో ఫౌండేషన్ ఇండియా, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రెయిన్‌బో కమ్యూనిటీ కేర్, లెర్నింగ్ సెంటర్, ఆశ్రిత, బ్లూ ఫౌండేషన్, భవిత ఫౌండేషన్, పీపుల్స్ హెల్పింగ్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో మూడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 120 మంది పదో తరగతి విద్యార్థులకు 'భయం వీడితే జయం మనదే' పేరుతో ఉచిత అవగాహన శిబిరం నిర్వహించారు. మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి, చదివింది మరచిపోకుండా ఎట్లా గుర్తుపెట్టుకోవాలి అనే మెళకువలు వివరించారు. భయాన్ని తొలగించి, ప్రశాంత వాతావరణంలో ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని ఆమె సూచించారు. పరీక్షలు అయిపోయే వరకు సోషల్ మీడియా, టీవీ, సినిమాలకు దూరంగా ఉండాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. నాలుగు స్వచ్ఛంద సంస్థల తరపున 120 మంది విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, స్కేల్, స్నాక్స్‌లను జర్నలిస్టు నేత చంద్రశేఖర్ పెన్నులను అందజేసి ఆల్ ది బెస్ట్ చెప్పారు.

సమస్య సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

బేగంపేట్, మార్చి 12 తమ కాంప్లెక్స్ ప్రదేశాన్ని ఆక్రమంగా ఆక్రమించడంతో పాటు తమ అపార్ట్మెంట్లో ఉన్న వారందరికీ పార్కింగ్ లేకుండా చేసి సమస్యలు సృష్టిస్తున్న రాయల్ క్యాస్టిల్ కాంప్లెక్స్ యజమానుల పై తగిన చర్యలు తీసుకోవాలని శ్రీనాథ్ కమర్షియల్ కాంప్లెక్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరోపించారు. బుధవారం శ్రీనాథ్ కాంప్లెక్స్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు మహేందర్, ప్రధాన కార్యదర్శి నార్ల దీపక్, కోశాధికారి శ్రీనివాసయాదవ్ మాట్లాడారు. 1981 నుంచి తమ కాంప్లెక్స్ కొనసాగుతుంది అని తెలిపారు. భవనం నిర్మించే సమయంలో జీహెచ్‌ఎంసీ శాంక్షన్ ప్లాన్లో కాంప్లెక్స్ ముందుండే ప్రాంతాన్ని పార్కింగ్ ప్రదేశంగా చూపించి అప్పటినుంచి ఆ స్థలాన్ని పార్కింగ్ కోసం వాడుకుంటున్నామని తెలిపారు. ఇటీవల తమ కాంప్లెక్స్ ఎదురుగా రాయల్ క్యాస్టిల్ కాంప్లెక్స్‌ను ఓ బిల్డర్ నిర్మించారని, వీరికి పడమటి వైపు రోడ్డు ఉండగా కాంప్లెక్స్ వైపు రోడ్డును ఆక్రమంగా వాడుకుంటుండడంతోపాటు తమకు పార్కింగ్ లేకుండా చేస్తూ సమస్యలు సృష్టిస్తున్నారని తెలిపారు. జీహెచ్‌ఎంసీలో ఫిర్యాదు చేయగా నెల క్రితం టౌన్ ప్లానింగ్ ఏసీపీ పరిశీలించి తమ కాంప్లెక్స్ వైపు గోడ కట్టాలని సదరు బిల్డర్కు సూచించించారని చెప్పారు. కానీ అప్పటి నుంచి ఆక్రమంగా నిర్మాణం చేయడంతో పాటు 119 మంది ప్లాట్ ఓనర్లకు సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా విన్నవించారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఆసోసియేషన్ ప్రతినిధులు

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

మారేడ్‌పల్లి, మార్చి 12: మోండా డివిజన్ బండిమెట్‌లోని షిర్డి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హాజరై పూజలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సాయం ఎల్లప్పుడు ఉంటేందని ఎమ్మెల్యే తెలిపారు. పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆకుల హరికృష్ణ, నాయకులు నాగులు, మహేందర్, ఆలయ కమిటీ సభ్యులు వెంకట్‌రావు, నందగోపాల్, శంకర్, జనార్దన్, హన్మంతరావు తదితరులు పాల్గొన్నారు.

రేణుక ఎల్లమ్మ ఆలయంలో..

బన్సీలాల్‌పేట్: పద్మారావునగర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో బుధవారం నిర్వహించిన పూజల్లో మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. మంగళవారం ఆలయంలో చోరీ జరిగిన నేపథ్యంలో వేద పండితుల సూచనల మేరకు ఆలయ సంప్రోక్షణ, అమ్మవారికి అభిషేకం, పంచ హారతులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో హాజరైన తలసాని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. పూజల్లో చిలకలగూడ ఏసీపీ జైపాల్‌రెడ్డి, సీఐ అనుదీప్, డీఐ రమేష్ గౌడ్, బి.ఆర్.ఎస్. పద్మారావునగర్ ఇంచార్జి గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, ఆలయ నిర్వహకులు సాయిరాంచారి, హరిచారి, నాయకులు ఏసూరి మహేష్, లక్ష్మీపతి, ప్రేమ్ కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, రమణ, మహేందర్ గౌడ్, ముక్కా శ్రీనివాస్ పాల్గొన్నారు.

పద్మారావునగర్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు

ప్లాస్టిక్ గోదాంలో పేలుడు.. ఒకరికి తీవ్ర గాయాలు

ముషీరాబాద్, మార్చి 12: ప్లాస్టిక్ గోదాంలో భారీ పేలుడు సంబవించడంతో కార్మికునికి తీవ్ర గాయాలైన సంఘటన ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. భోలక్‌పూర్ గుల్షన్ నగర్ కట్టి కాంట సమీపంలో ప్లాస్టిక్ గోదాం నిర్వహిస్తున్నారు. బీహార్‌కు చెందిన ఇసాక్ అహ్మద్ (28) ప్లాస్టిక్ వస్తువులు పగలగొట్టి శుభ్రపరిచే పని చేస్తున్నాడు. గుర్తుతెలియని కెమికల్ డబ్బా పగలగొడుతుండగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. దీంతో ఏం జరిగిందో అర్థం కాకపోగా అందులో పని చేస్తున్న ఇసాక్ అహ్మద్ తీవ్రంగా గాయపడ్డాడు. పేలుడు దాటికి చేతులు, ముఖం, కాళ్లకు తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ముషీరాబాద్ ఇన్‌స్పెక్టర్ రాంబాబు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఓనర్‌షిప్ వెసులుబాటు కల్పించాలి

కంటోన్మెంట్ బోర్డు ఎదుట ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న బస్తీవాసులు

బొల్లారం, మార్చి 12: రక్షణ శాఖ లీజ్ స్థలాల నుంచి తమకు ఓనర్‌షిప్ వెసులుబాటు కల్పించాలని ఎస్టీ ఎరుకల కోపరేటివ్ సొసైటీ సభ్యులు బుధవారం కంటోన్మెంట్ బోర్డు ముందు ప్లకార్డులతో నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ 1930 నుంచి జేబీఎస్ సమీపంలోని ఫిషర్‌పుర బస్తీలో నివాసం ఉంటున్నామని, ఇప్పటికి 92 ఏండ్ల లీజు పూర్తి అయిందన్నారు. ఇప్పుడు కేంద్ర రక్షణ శాఖ తమను ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేయడంతో ఏడు తరాలుగా నివసిస్తున్న తాము రోడ్డున పడే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తపరచారు. కేంద్రం తమ సమస్యను పట్టించుకొని ఓనర్‌షిప్ కల్పించాలని కోరారు. లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ ఎరుకల కోపరేటివ్ అధ్యక్షుడు శశికాపూర్, ప్రధాన కార్యదర్శి ఎస్.బాలకృష్ణ, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, కోశాధికారి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను విమర్శించడం సీఎం స్థాయికి తగదు

కంటోన్మెంట్, మార్చి 12: సీఎం స్థాయిని దిగజార్చేవిధంగా రేవంత్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటని, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని కంటోన్మెంట్ బోర్డు నాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి ఆక్షేపించారు. కేసీఆర్‌ను విమర్శించడం అర్థరహితమని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమి లేదని, కేవలం హస్తం నాయకులే దోచుకుతింటున్నారని మండిపడ్డారు. మాజీ సీఎం కేసీఆర్‌పై నోరు పారేసుకుంటే బీఆర్ఎస్ శ్రేణుల అగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారించాలని హితవు పలికారు. మరోసారి అసభ్యకరంగా మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

నీరా కేఫ్‌ను గీత ఫెడరేషన్లోకి బదిలీ చేయడం మంచి పరిణామం

చిక్కడపల్లి: టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్‌ను గీత ఫెడరేషన్‌కు బదిలీ చేయడం మంచి పరిణామని తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాల గౌని బాలరాజుగౌడ్ అన్నారు. బుధవారం చిక్కడపల్లిలోని సమన్వయ కమిటీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, వర్కింగ్ చైర్మన్ ఎలికట్టే విజయకుమార్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షుడు రమణలతో కలిసి మాట్లాడారు. నీరా టూరిజం శాఖ నుంచి కల్లుగీత కార్పొరేషన్‌కు పూర్తి ఆస్తులను బదిలీచేస్తూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అంబాల నారాయణగౌడ్, గడ్డమీది విజయ్‌కుమార్ గౌడ్, వెంకటేష్‌గౌడ్, అయిలన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆర్థికంగా ఎదగాలి

సదస్సులో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఉస్మానియా యూనివర్సిటీ: సమాజంలో మహిళలు ఆత్మవిశ్వాసంతో ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓయూ ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో 'ప్రమోటింగ్ వుమెన్ రైట్స్, జెండర్ ఈక్వాలిటీ అండ్ ఫాస్టరింగ్ ఎంపవర్‌మెంట్'పై జాతీయ సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ స్త్రీలను గౌరవించడం అమ్మఒడి, చదువుకునే బడి నుంచే ప్రారంభంకావాలన్నారు. విద్యార్థులు కేవలం విద్యారంగంలో మాత్రమే కాకుండా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. నిరంతరం సమాజం కోసం పాటు పడాలనే లక్ష్యమే వ్యక్తులను ఉన్నతులుగా తీర్చిదిద్దుతుందని, తాను అదే నమ్ముతానని అన్నారు. గౌరవఅతిథిగా ఎన్నికల కమిషనర్ ఐ.రాణికుముదిని హాజరై మాట్లాడారు. ఓయూ వీసీ ప్రొ.కుమార్, ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొ.శ్రీరాం వెంకటేశ్, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ కాశీం, డీన్ సయిదా సుల్తానా, సోషల్ సైన్సెస్ డీన్ సి. అరుణజ్యోతి, ఐసీఎస్ఎస్ఆర్ ఎస్ఆర్సీ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి, సైబర్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, గాయని దాస లక్ష్మి, యూజీసీ డీన్ బి.లావణ్య, పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ లోపభూయిష్టంగా ఉంది

చిక్కడపల్లి, మార్చి 12:కేంద్ర బడ్జెట్ లోపభూయిష్టంగా ఉందని, అది కేవలం బడా కార్పొరేట్లకు, పారిశ్రామికవేత్తలకు అనుకూలంగాను, సామాన్య ప్రజలకు పెను భారంగాను పరిణమించే విధంగా ఉందని అఖిలభారత బీమా ఉద్యోగుల సంఘం పూర్వ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ అన్నారు. 'పట్నం' రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్ర బడ్జెట్ 2025-ప్రజా ప్రత్యామ్నాయంపై నిర్వహించిన సెమినార్‌లో వేణుగోపాల్ మాట్లాడుతూ రూ.50.65 లక్షల కోట్లతో ప్రవేశపెట్టబడిన బడ్జెట్ ద్వారా పేదలు, రైతులు, యువత, మహిళలకు విరుద్ధంగా ఉన్నదని అన్నారు. పట్నం సంస్థ రాష్ట్ర నేత ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించిన సమావేశంలో సంఘాల నేతలు వెంకటరామయ్య, భానుకిరణ్, శివకుమార్ పాల్గొన్నారు.

మహంకాళి ఆలయాన్ని సందర్శించిన నేతలు

ఆలయ పైకప్పు పెచ్చులూడిన వివరాలు తెలుసుకుంటున్న ముఠా జయసింహ

ముషీరాబాద్, మార్చి 12: ముషీరాబాద్ మహంకాళి ఆలయాన్ని బీఆర్ఎస్ నేతలు బుధవారం సందర్శించారు. ఆలయ పైకప్పు శిథిలావస్థలకు చేరడంతో బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహ, ఎయిర్టెల్ రాజు తదితరులు సందర్శించి మరమ్మతులు చేపట్టాల్సిందిగా దేవాదాయ శాఖ అధికారులను కోరారు. తక్షణమే మరమతులు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వేలాదిమంది భక్తులు ఆలయానికి వస్తుండడంతో ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని, వెంటనే మరమ్మతులు చేయాలని కోరారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, దీన్ దయాల్‌రెడ్డి, శ్రీధర్‌చారి పాల్గొన్నారు.

ఓయూకు 1000 కోట్లు కేటాయించాలి

మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేస్తున్న జార్జిరెడ్డి పీడీఎస్‌యూ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్లో రూ.1000 కోట్ల నిధులను కేటాయించాలని జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఓయూ విద్యార్థులకు సీఎం ఫెలోషిప్ పథకం ప్రకటించాలని కోరారు. ఉచిత మెస్ వసతితో పాటు, ఆరోగ్య బీమా పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్లను విడుదల చేయాలని అన్నారు. బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యాసంస్థల్లో మౌలిక వసతులు మెరుగుపరచాలని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలు, వర్సిటీల అభివృద్ధిపై సీఎం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్న వర్సిటీల అభివృద్ధికి ఆశించిన స్థాయిలో నిధులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్, గర్ల్స్ కన్వీనర్ స్వాతి, నాయకులు వెంకటేష్, అంజి, క్రాంతి, విజయ్, తిరుపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అధిక నిధులు కేటాయించాలి

ముషీరాబాద్: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యకు అధిక నిధులు కేటాయించాలి డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన డిమాండ్ చేశారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యకు15 శాతం నిధులు కేటాయించాలని దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో బుధవారం లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్ నుంచి ముషీరాబాద్ తహసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం తహసీల్దారు కు వినతిపత్రం సమర్పించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి విస్మరించిందన్నారు. ఈసారి 15 శాతం నిధులు కేటాయించి మాట నిలబెట్టుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. యాదమ్మ, చిత్ర, రాణి, శ్యామల, నవీన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ కార్పొరేటర్‌కు పరామర్శ

మాజీ కార్పొరేటర్ ముఠా పద్మను పరామర్శిస్తున్న కార్పొరేటర్ పావని

చిక్కడపల్లి, మార్చి 12: ఇటీవల అనారోగ్యం నుంచి కోలుకొని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న మాజీ కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకురాలు ముఠా పద్మను బుధవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజలకు సేవలందించాలని కోరారు. కార్యక్రమంలో ఎ.వినయ్ కుమార్, వి.నవీన్‌కుమార్, సీనియర్ నాయకులు రత్నసాయిచంద్, జి.అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పునర్విభజనతో దక్షిణాదికి తీరని అన్యాయం

చిక్కడపల్లి, మార్చి 12: పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన జరిగితే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుంది పలువురు వక్తలు అన్నారు. విముక్త చిరుతల కచ్చి(వీసీకే) పార్టీ ఆధ్వర్యంలో బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. వీసీకే రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో విముక్త చిరుతల కచ్చి (వీసీకే)జాతీయ నాయకుడు, రెండు తెలుగు రాష్ట్రాల ఇన్‌చార్జి బాలాసింగం మాట్లాడుతూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ హిందీ, హిందూ, హిందూస్థాన్ అనే నినాదాన్ని అమలు చేస్తుందని ఆయన విమర్శించారు. జనాభా నియంత్రణ వల్ల దక్షిణాదికి పార్లమెంటు స్థానాల పెంపు వల్ల తీరని నష్టం జరుగుతుంది అని అన్నారు. దక్షిణాదికి ప్రత్యేక బడ్జెట్‌ను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ హైదరాబాదును దేశ రెండో రాజధాని చేయాలని డిమాండ్ చేశారు. ఉత్తర ప్రదేశ్‌ను నాలుగు రాష్ట్రాలుగా విభజించాలని ఆయన డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర నాయకులు నరసింహారావు మాట్లాడుతూ జమిలీ ఎన్నికల పేరుతో పార్లమెంటు సీట్లను ఉత్తరాదిలో పెంచుకోవాలని చూస్తుందని అన్నారు. ఈ సమావేశంలో ఎంసీపీఐ రాష్ట్ర కార్యదర్శి రవి, బీఎల్పీ నాయకులు నల్లా సూర్యప్రకాశ్, తెలంగాణ జనసమితి నాయకులు సలీం, ప్రముఖ రచయిత స్కైబాబ ప్రొఫెసర్ బాలబోయిన సుదర్శన్, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, గద్దర్ ఫౌండేషన్ సెక్రెటరీ సూర్యకిరణ్ మాట్లాడుతూ గద్దర్ దక్షిణాదికి ఉత్తరాదికి మధ్య సాంస్కృతిక తేడాలు వున్నాయని అనేక సభలలో చెప్పాడని గుర్తు చేశాడు. వీసీకే రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మచ్చ దేవేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరిపెల్లి ఆనంద్, రాష్ట్ర కార్యదర్శులు నల్లా రమేశ్, కొయ్యడ కిరణ్, మంచింటి అంజయ్య, రాజేశ్వర్, రాజు, కోశాధికారి దానబోయిన రవి, అధికార ప్రతినిధి తెలంగాణ శ్యాం, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు రవీందర్, రైల్వే ఎంప్లాయీస్ నాయకులు జె.రాము తదితరులు పాల్గొన్నారు.

కళాకారుల సమస్యలు పరిష్కరించాలి

చిక్కడపల్లి, మార్చి 12: జానపద, సినిమా కళాకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జానపద వృత్తి పరిరక్షణ జేఏసి నాయకులు మురళీధర్ దేశ్పాండే, భూపతి వెంకటేశ్వర్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం సమావేశం నిర్వహించారు. మురళీధర్ దేశ్పాండే, భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ జానపద అకాడమీ ఎర్పాటు చేయాలని అనేక సార్లు మంత్రులకు వినతి పత్రాలు సమర్పించినా, స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో కళాకారులకు కనీస గుర్తింపు లేదని మండిపడ్డారు. ఈ ప్రభుత్వ తీరుపై దగాపడ్డ కళాకారులంతా రోడ్డెక్కాల్సిన అవసరం ఉంద